రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే
అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల నుంచి
రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి
మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు
సంప్రదించగలరు
8125972476


క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక


EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక 72 | సోమవారం 1 డిసెంబర్ 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




# భవిష్యత్తులో బలమైన ఆర్థిక వ్యవస్థ

## తెలంగాణ మూడు విభాగాలుగా విభజన



### ఓఆర్ ఆర్ లోపల కోర్ సిటీగా నిర్మిస్తున్నాం

### 2170 చదరపు కి.మీ వరకు కోర్ అర్బన్ ప్రాంతం

### కోర్ అర్బన్ ప్రాంతం వరకు మెట్రో విస్తరణ

### ప్రణాళికాబద్ధంగా ప్యూర్, క్యూర్, రేర్.. వ్యవస్థల అభివృద్ధి

**హైదరాబాద్, నవంబర్30 (క్విక్ టుడే న్యూస్):** ప్రభుత్వం గతాన్ని ఒక అనుభవంగా, ఆ అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తుకు స్పష్టమైన ప్రణాళికలను రచించుకుని అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న ఆలోచనతో రూపొందించిన తెలంగాణ రైజింగ్–2047 దార్శనిక పత్రాన్ని త్వరలోనే జాతికి అంకితం చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో భవిష్యత్తులో రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టడానికి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకోవడానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన జరిగిందని వివరించారు. తెలంగాణను ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టడానికి విజన్‌తో పాటు దాన్ని అమలు చేసే వ్యూహంతో ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్క, ఇతర మంత్రివర్గ సహచరులు, సలహాదారులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. "రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే స్పష్టమైన పాలసీ ఉండాలి. ప్రపంచ స్థాయి పేరెన్నికగన్న దిగ్గజాలు, పారిశ్రామిక వేత్తలు, ప్రతిష్టాత్మక సంస్థలను భాగస్వామ్యం చేసి, ప్రతి అంశాన్ని లోతుగా క్షుణ్ణంగా విశ్లేషించి డాక్యుమెంట్‌లో భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేశాం. రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని సాధిస్తూ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి తెలంగాణను మూడు విభాగాలుగా విభజించి స్పష్టమైన ప్రణాళికలను రూపొందించాం. హైదరాబాద్ ఓఆర్ఆర్ అంతర్భాగంలో ఉన్న ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించాం. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, జీహెచ్ఎంసీ వంటి 4 రకాల పాలన సాగుతుండేది. ఈ మహానగరం ఎదుర్కొంటున్న రకరకాల ఇబ్బందులు, కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా గుర్తించాం. ప్రధానంగా పారిశ్రామిక కాలుష్యం, మూసీ, పురాతన వాహనాలు, వాయు కాలుష్యం వంటి వాటిని తగ్గించడం ద్వారా నెట్ జీరో నగరంగా మార్చాలని ప్యూర్ గా నిర్దేశించాం. దేశంలో మెట్రోపాలిటన్ నగరాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. అలాంటి సంక్షోభాలను హైదరాబాద్ నగరానికి ఎదురుకాకుండా ఉండేందుకు 2170 చదరపు కి.మీ కోర్ అర్బన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టర్‌గా గుర్తిస్తున్నాం. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమలను బయటకి తరలిస్తున్నాం. వరద సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతాం. అలాగే కోర్ అర్బన్ రీజియన్ ఒక యూనిట్‌గా మెట్రో విస్తరణ, మూసీ అభివృద్ధి రోడ్ల విస్తరణ వంటి అన్ని రకాల ప్రణాళికతో ముందుకు వెళ్లడానికి ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించి సర్వీస్ సెక్టర్‌గా మార్చుతున్నాం. ఓఆర్ఆర్ అవతలి వైపు నుంచి తెలంగాణకు మణిహారంలా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్డు వరకు పెరీ అర్బన్ ఎకానమీ కింద (ప్యూర్) గుర్తించి ఆ ప్రాంతంలో మాన్యుఫాక్చరింగ్ జోన్‌గా నిర్దేశించడం జరిగింది. అందులో ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్లు, బెంగుళూరు – హైదరాబాద్, అమరావతి మీదుగా హైదరాబాద్ – చెన్నై బుల్లెట్ ట్రెయిన్స్ ప్రతిపాదించాం. వీటి వల్ల రవాణా సులభతమవుతుంది. తెలంగాణకు సముద్రం లేని కారణంగా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో మచిలీపట్నం పోర్టు వరకు డెడికేటెడ్ గ్రీన్ ఫీల్డ్ హైవేను నిర్మించబోతున్నాం. ఇందుకోసం ఇప్పటికే కేంద్రం, ఏపీ రాష్ట్రాలతో సంప్రదింపులు కూడా పూర్తయ్యాయి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలంటే, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు, దిగుమతుల కోసం పటిష్టమైన రవాణా వ్యవస్థ ఉండాలి. మాన్యుఫాక్చరింగ్ జోన్‌లో హైవేలు, పోర్టు కనెక్టివిటీ, ఎయిర్ పోర్టు కనెక్టివిటీ ఉండాలి. వరంగల్‌లో నిర్మిస్తున్న విమానాశ్రయంతో పాటు ఆదిలాబాద్, కొత్తగూడం, రామగుండంలో ఎయిర్ పోర్టులు అదనంగా తెస్తాం. కనెక్టివిటీ పెంచడం ద్వారా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దగలం. గతంలో నగర ఆధారిత ఆర్థిక వ్యవస్థపై ఎక్కువగా దృష్టి సారించారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు, ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని అనుకున్నాం. వ్యవసాయం, దాని ఆధారిత పరిశ్రమలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయదలచుకోలేదు. సారవంతమైన నేలల్లో అనేక రకాల పంటలను పండించడానికి వీలుంది. ప్యూర్, క్యూర్, రేర్.. ఈ మూడు రకాల వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి, తద్వారా తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చడానికి తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను తీసుకొస్తున్నాం. ఒక్కో రీజియన్‌లో ప్రాంతాల వారిగా ఏం చేయబోతున్నామన్నది డాక్యుమెంట్‌లో చాలా స్పష్టంగా వివరాలుంటాయి. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి సాధించడం, అలాగే బలహీనంగా ఉన్న పేదలను ఆర్థికంగా బలోపేతం చేయాలని సంకల్పించాం. దేశానికి అవసరానికి మించి ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ ప్రజలకు కావలసిన న్యూట్రిషియస్ ఆహారం అందడం లేదు. నాణ్యమైన విద్య, వైద్యం అందడం లేదు. మారుమూల తండా నుంచి హైదరాబాద్ వరకు సమగ్రాభివృద్ధి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మా దార్శనికతే మా భవిష్యత్తు ప్రణాళికలు. తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే క్రమంలో ముందుకు వెళ్లడానికి ప్రముఖులందరినీ ఆహ్వానిస్తున్నాం. బిజినెస్, స్పోర్ట్స్, ఇండస్ట్రీ, అగ్రికల్చర్, టూరిజం... ఇలా అన్ని రంగాల్లో ప్రగతికి అవసరమైన అన్ని అంశాలు పాలసీలో ఉంటాయి. మా రోల్ మోడల్ చైనా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, సింగపూర్‌లను ఆదర్శంగా తీసుకుని వారితో పోటీ పడదలుచుకున్నాం. మా పోటీ అభివృద్ధి చెందిన దేశాలే. వారినే ఆదర్శంగా తీసుకున్నాం. ఈ సంకల్పానికి మా ప్రభుత్వానికి అందరి సహకారం కావాలి.." అని కోరారు. ఈ సందర్భంగా మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి గారు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
సోమవారం 1 డిసెంబర్ 2025 quicktodaynews.com


# తెలంగాణ జాగృతిలో భారీగా చేరికలు

## కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో చేరిన గొరిగి నరసింహ



బోడుప్పల్: 02 అక్టోబర్ (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్ల లో కేవైసీస్ రాష్ట్ర అధ్యక్షుడు, పూలే ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ గొరిగి రాధిక నరసింహ కురుమ,వారి బృందం 200 మందితో తెలంగాణ జాగృతి లో కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆదివారం జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.... కురుమ సంఘం అధ్యక్షుడు నరసింహ జాగృతిలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మంచినీటి సమస్య కొన్ని సంవత్సరాలుగా ఉందనీ, ఆ సమస్య కోసం జాగృతి పోరాటం చేసి వారికి మంచి నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గొరిగే నరసింహ కురుమ మాట్లాడుతూ... కల్వకుంట్ల కవిత బిసి పట్ల చేస్తున్న పోరాటాలు చూసి జాగృతిలో మా మిత్ర బృందంతో జాయిన్ అయ్యామన్నారు. మా మిత్రుల లైన ఇద్దరిలో ఒకరికి ఉప్పల్ ఇంచార్జ్,షాద్నగర్ ఇన్చార్జి నియమించడం జరిగిందనీ, కురుమల పట్ల ఉన్న సఖ్యతతోనే మాకు ఇన్చార్జిలు ఇవ్వడం ఆనందంగా ఉందని కల్వకుంట్ల కవితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గోరిగే నరసింహ తో పాటు బాపూరాజు,శివ కుమార్, తిరుపతి రాజు,రాజు,వెంకటేష్,సతీష్, సత్యనారాయణ, యాకూబ్ పాషా, దేవేందర్ రెడ్డి,జంగిలి శ్రీనివాస్, కమలాకర్, జల్లి సిద్ధులు, గుంటి శ్రీను, గుజ్జ భాస్కర్, మౌనిక, వరలక్ష్మి, మాధవి, శారద తదితరులను కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతిలో జాయిన్ అయ్యారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 1 డిసెంబర్ 2025 quicktodaynews.com



# మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం

**మేడ్చల్ మల్కాజిగిరి, జూలై7 (వన్ నేషన్):**

మేడిపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కార్యాలయంలో డాక్టర్స్ డే పురస్కరించుకొని ప్రాణదాతలైన వైద్యులకు సన్మాన కార్యక్ర మం జరిగింది.క్లబ్ అధ్యక్షులు వేముల నాదం గౌడ్ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డాక్టర్ అమర్నాథ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శివ శంకరయ్య, ఎంబిబిఎస్ రేడియాలజిస్ట్ డాక్టర్ అర్జున్ ప్రసాద్, డెంటల్ సర్జన్ డాక్టర్ సత్య రాజు, అపోలో ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ చక్రపాణి ఘనంగా సన్మానం అందుకు న్నారు.ఈ కార్యక్రమానికి లయ న్స్ క్లబ్ చైర్‌పర్సన్ లయన్ మరియాల అశోక్ గుప్తా, లయన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ లయన్ పల్లె బాలరా జు గౌడ్, లయన్ బింగి బిక్షపతి, లయన్ మహేందర్ రావు, లయన్ శారదా గౌడ్, లయన్







సావిత్రి, లయన్ దుర్గా, లయన్ చందన, లయన్ ప్రభాకర్, లయన్ సందీప్ హాజరయ్యారు. మేడిపల్లి క్లబ్‌లో కొత్తగా చేరడానికి ఆసక్తి చూపిన శైలజ గౌడ్, ఘట్‌కేసర్‌లో కొత్త క్లబ్ ఏర్పాటు చేయనున్న లయన్ సారా శ్రీనివాస్ గౌడ్, బచ్చు నాగేష్ గుప్తా, ఎన్. నర్సింగ్ రావు, ఎస్. రాజు, బి. శ్రీలక్ష్మి, వి. హిమబిందు కూడా ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేశారు. కార్యక్రమానికి వచ్చిన వైద్యులకు, ఘట్‌కేసర్ కొత్త క్లబ్ సభ్యులకు, మేడిపల్లి లయన్స్ క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.